

www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 3 సెప్టెంబర్ 2023




రైతు భరోసా కేంద్రంలో పరిశీలన



ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని కొండి కందుకూరు రైతు భరోసా కేంద్రం ను మండల వ్యవసా యాధికారి వి రాము శనివారం పరిశీలించారు. గ్రామ వ్యవసాయ సహాయకురాలు కె చంద్రిక దగ్గర వున్న వివిధ రిజిస్టర్లు,ఖరీఫ్ పంట నమోదు ,రైతులకు ఎరువుల సరఫరా,రైతులకు విత్తనాల పంపిణీ చేయు విధానాలు, వైఎస్ఆర్ రైతు భరోసా,పెం కిసాన్ కు సంబంధిన రిజిస్టర్లను పరిశీలించారు గ్రామ సర్పంచి కుమ్మర బ్రహ్మయ్య, పంచాయతీ సెక్రెటరీ జి రాంబాబు మరియు రైతులు పాల్గొన్నారు.

నకిలీ ఓటర్లు ఘరూ..!

సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. జెమిలి ఎన్నికల చర్చసాగుతోంది.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో జిల్లా అధికారులు ఓటర్ల జాబితా చేర్పులు, మార్పులు విషయంపై విస్తృతంగా పనిచేస్తున్నారు. వైసిపికి అనుకూలంగా ఓ వైపు వలంటీర్లు, మరో వైపు సచివాలయ సిబ్బంది పనిచేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇదే సమయంలో టిడిపి నేతలు ఓటర్లు వెరిఫికేషన్ చేపట్టారు. ఆపార్టీ అధిష్టానం ఆదేశాలతో ఇంటింటికి వెళ్లి జిల్లా వ్యాపితంగా వెరిఫికేషన్ చేస్తున్నారు. దీనిపై వైసిపి నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ హరినారాయణన్ క్షేత్ర స్థాయికి వెళ్లి ఓటర్ల జాబితా పరిశీలన చేస్తున్నారు.

- ◆టిడిపి, వెరిఫికేషన్ల రగడ
- ◆వైసిపికి వలంటీర్లు, సచివాయాలు సహకారం
- ◆కలెక్టర్ క్షేత్ర స్థాయి పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఏ క్షణమైనా వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా కీలకంగా మారింది. నెల రోజుల కింద రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా ఎన్నికల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులు చేయాలని ఆదేశాలతో ఇందుకోసం ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేశారు. జిల్లాలోని 8 అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలకు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులను నియమించారు. ఇప్పటికే విజయవాడలో అధికారులకు శిక్షణ పూర్తి చేశారు. ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చినా సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పుడు ఓటర్లు జాబితా విషయంలో అనేక సమస్యలు వస్తున్నాయి. గతంలో ఉన్న జాబితాను సవరిస్తున్నారు. 18 సంవత్సరాలు నిండిన ఓటర్లకు ఓటు హక్కు కల్పిస్తున్నారు. వైసిపి నేతలు నకిలీ ఓటర్లు చేర్పించే పనిలో ఉన్నారనే విమర్శలు వస్తున్నాయి. నెల్లూరు సిటీతోపాటు, దాదాపు అన్ని నియోజకవర్గాల్లో సచివాయల సిబ్బంది, వాలంటీర్లు, ఓటర్ల చేర్పులు, మార్పుల్లో కీలకంగా వ్యహరిస్తున్నారు. ప్రతి ఓటరుకు ఫోన్ చేసి, " మీకు ఎక్కడ ఓటు ఉంది. ఎక్కడికైనా మార్చుకుంటారా. " అని ప్రశ్నిస్తున్నారు. చివరికి ఈ ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది. సానుకూలంగా ఉన్నారా ? లేదా ? అయితే ఎందుకు అని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఒక వేళ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినా, ప్రభుత్వ తీరు బాగు లేదని చెప్పినా ఓట్లను పక్కన పెడుతు న్నారనే ప్రచారం సాగుతోంది. ఈ విషయంలో కొంత



మనుబోలు మండలం చెర్లోపల్లిలో ఓటర్లు జాబితా పరిశీలన చేస్తున్న కలెక్టర్ హరినారాయణన్ (ఫైల్)

అందోళన సాగుతుంది. వాటంటీర్లు ఇంటింటింకి ప్రత్యేక సర్వే చేస్తున్నారు. ఏవరు ఏ పార్టీకి అనుకూలంగా ఉన్నారో అనే విషయాన్ని పరిశీలన చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారి హరినారాణన్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆధ్వర్యం అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులతో ఓటర్ల విషయమై చర్చించారు. మున్సిపల్ కమిషనర్ తోపాటు ఆయా నియోజకవర్గాల ఆర్‌ఒలు ఎప్పటిక ప్పుడు పరిశీలిన చేస్తున్నారు. అధికారపార్టీ నేతలు పనికట్టుకొని ఓటర్లు తొలగింపునకు పనిచేస్తు న్నారని, అందుకు కొందరు అధికారులు సహకారం చేస్తున్నారని చెబుతున్నారు. నెల్లూరు నగరంలో టిడిపి అభ్యర్థి పి. నారాయణ నేతృత్వం లో పెద్ద ఎత్తున ఆపార్టీ నేతలు, సానుభూతి పరులు ఇంటింటికి వెళ్లి వెరిఫికేషన్ చేస్తున్నారు. అర్హులకు ఓట్లు ఇచ్చారు. అనర్హులకు ఓటు ఇచ్చారనే విషయం ప్రతి ఇంటికి వెళ్లి పరిశీల స్తున్నారు. ఇది వైసిపి నేతలకు రుచించడం లేదు. ఇటీవల ఎంఎల్‌ఎ పి. అనిల్‌కుమార్ యాదవ్ ఫిర్యాదు మేరకు పోలీసులు టిడిపి నేతలు, కార్యకర్తలను అదుపులోకి తీసు కున్నారు. ఇంటింటికి వెళ్లి వెరిఫికేషన్ చేయాల్సిన అవసరం లేదంటూ వైసిపి, పోలీసులు ఫిట్టింగ్ పెడుతున్నారు. ప్రతి ఓటు ముఖ్యం కావడంతో అన్నిరాజకీయపార్టీలు ఓటర్లు విషయంలో గట్టిగా ఉన్నారు. ఆయా పార్టీల అదిష్టానాలు ఆదేశాలతో నేతలు రెచ్చిపోతున్నారు. ఎన్నికల సమయానికి పరిస్థితి చేయిదాటిపోయే అవకాశాలు కనిపిప స్తున్నాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ హరి నారా యణన్ స్వయంగా క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలన చేస్తున్నారు. ఎక్కడైనా తప్పులు జరిగితే చర్యలు తీసుకుంటానని హెచ్చరికలు జారీ చేస్తు న్నారు. ఈ నేపథ్యంలో దొంగ ఓటర్లు చేర్పించం, తమ పార్టీ కాని వారి ఓట్లు తొల గించేందుకు వైసిపి సిద్ధమౌతుండగా, ప్రతిపక్ష పార్టీలు దొంగోట్ల పై సీరియర్‌గా ఉన్నారు. ఏం జరుగుతుందో చూడాలి.

ప్రజా సమస్యలపై

సిపిఎం సమరభేరి



54వ డివిజన్‌లో ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

నెల్లూరు : సిపిఎం, నగర రూరల్ కమిటీలు సంయుక్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరభేరీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం 11వ డివిజన్ ప్రాంతంలో స్థానిక సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సచివాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టి సచివా లయం సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. సిపిఎం నాయకులు పి.సూర్య నారాయణ, టి.నారాయణ, శివకుమారి, గువ్వల శ్రీనివాసులు, ఆదిలక్ష్మి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. నగరంలోని 15వ డివిజన్ పరిధిలో సంతకాల సేకరణ నిర్వహించారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఈనెల 4వ తేదీ ప్రజా సమస్యలను పరిష్కరించాలని నగరంలోని విఆర్సి గ్రౌండ్ నుంచి కలెక్టరేట్ వరకు జరిగే మహా ప్రదర్శనను అనంతరం కలెక్టరేట్ వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని, 32వ డివిజన్ డైకాస్ రోడ్ సెంటర్‌లో సమరభేరి వాల్ పోస్టర్లను సిపిఎం నాయకులు విడుదల చేశారు. ఎన్ బి టి కాలనీ ప్రాంతంలోని ఏ బి సి. బ్లాక్, ఎన్ సి సి కాలనీలో వద్ద సిపిఎం రూరల్ నాయకులు . సంతకాల సేకరణ నిర్వహించారు సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ఎస్కే ఖలీల్. సిపిఎం రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు కొండ ప్రసాద్. శాఖ కార్యదర్శి షాన్ వాజ్. ఎస్కేమిరా. ఎస్కే ఎస్.కె బాజావలి. పెంచలయ్య. ఉన్నారు.



తోటపల్లి గూడూరు మండలంలో..

6,7 డివిజన్లలో.. పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను రద్దు చేయాలని, నిత్యవసర సరుకులను రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయాలని, వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం 6,7వ డివిజన్ శాఖల ఆధ్వర్యంలో సంబంధించిన సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సచివాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. సిపిఎం నాయకులు బి నరసింహ,చెంగయ్య, ఏ.నాగయ్య,ఛాన్ భాష, పి.నాగరాజు, నాగరాజు, తిరుపాల్, రవి,చిరంజీవి పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నెల్లూరు రూరల్లో.. సిపిఎం నిర్వహిస్తున్న సమరభేరి కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టే పాలెం గ్రామంలో కరపత్రా లను పంచారు. పొట్టే పాలెం పంచాయితీ కార్యదర్శి గారికి వినతి పత్రం అందజేశారు. సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరి తిరుపాలు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచిందని విమర్శిం చారు. సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సభ్యులు ఎడవల్లి రమణయ్య, ముత్యాల నాగయ్య, నాయ కులు ముత్యాల ఆదయ్య ఇరువురు వెంకట రమణయ్య, పలికిల వెంకటరమణయ్య, వంశీకష్ణ రెడ్డి పాల్గొన్నారు.



రూరల్ మండలం, పొట్టేపాలెంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



5,6 డివిజన్లలో..

5,6 డివిజన్లలో.. తొలగించిన పెన్షన్లు, అధిక ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ 5 6 డివిజన్లో సిపిఎం శాఖల ఆధ్వర్యంలో స్థానిక సచివాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. నగర కమిటీ సభ్యులు నరసింహ మాట్లాడారు. నగర్ కమిటీ సభ్యులు చెంగయ్య చిరంజీవి శాఖ సభ్యులు తిరుపాల్ మేస్త్రి నాగయ్య నాగరాజు రాంబాబు వెంగయ్య సుందర్ రాజన్ లోకనాథం పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిఐటియు చేపట్టిన సంతకాలు సేకరణ కార్యక్రమం శనివారం కొనసాగింది. మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజాలు మాట్లాడుతూ మాట్డాఆరు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఆటో యూనియన్ నాయకులు భాష, రవి, వెంకటేష్, ఆలపాక సంజీవయ్య ఉన్నారు.

పిహెచ్‌సిలో అరుదైన ఘట్టం..

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు మండలం, చేవూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారిగా పనిచేస్తున్న ఎస్.కె సబిహా దగ్గర ఆమె తండ్రి ఎస్‌కె ఆరిఫ్ సిహెచ్‌గా శుక్రవారం విధుల్లో చేరారు. వైద్య విద్య పూర్తి చేసిన ఎస్.కె సబిహా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం పథకం లో భాగంగా గుడ్లూరు మండలం చేవూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా ఎస్‌కె సబిహా విధుల్లో చేరి వైద్య సేవలు అందిస్తున్నారు. ఉలవపాడు మండలం చాకిచెర్ల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో సూపర్‌వైజర్‌గా చేస్తున్న ఎస్ కె ఆరిఫ్ పదోన్నతపై చేవూరు ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో సి హెచ్‌ఒగా ఆయన కుమార్తె ఎస్కే సబిహా దగ్గర వీధుల్లో చేరడం పలువురిని ఆశ్చరపరిచింది.



క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : గత నెల26, 27 తేదీలలో ఈస్ట్ గోదావరి జిల్లాలోని కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో బంగారు పతకం సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు జిల్లా కార్యదర్శి ఎస్కే అబ్దుల్ సలాం తెలియజేశారు.ఎంపికైన క్రీడాకారులను అశోక్ బాబు ఒంగోలు అడిషనల్ ఎస్పీ (ఎఆర్) అభినందించారు.ఎంపికైన క్రీడాకారులుబాలుర విభాగంలో ఎస్‌కెషాహిద్ (కందుకూరు)బాలికల విభాగంలో ఎం .శైలజ(దర్శి) ఎంపికైన క్రీడాకారులు వున్నారు. . ఈనెల 9, 10, 11 తేదీలలో అస్సాంలోని గౌహతిలో జరగబోవు జాతీయస్థాయి పోటీలలో వీరు పాల్గొంటారు.క్రీడాకారులను ,కోచ్ పి.అఖిల్ ను అడిషనల్ ఎస్పీ ఆశోక్‌బాబు , ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె అబ్దుల్ సలాం అభినందించారు.

న్యాయం చేయండి సారూ..

ప్రజాశక్తి-కావలి : ప్రేమ పేరుతో నమ్మించి, శారీరకంగా మానసికంగా ఇబ్బందిపెట్టి వదిలేశాడని, పోలీసులను ఆశ్రయించినా న్యాయం చేయలేదని భాధిత యువతి ఫరీనా ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్"లో ఆమె మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ గత ఆరేళ్ల కిందట తానుబట్టల షాపులో పనిచేస్తుంటే నేను పని చేస్తున్న షాపునకు ఎదురు షాపులో పనిచేస్తున్న కావలి పట్టణం సంకలవారితోటకు చెందిన దాసరి ఫణి కుమార్ నా వెంట పడి నన్ను వేదించి, నీవు నన్ను ప్రేమించకపోతే చచ్చిపోతానని బెదిరించి వెంటపడ్డారని తెలిపింది. నేను కూడా అతని మాటలువినిపెళ్లిచేసుకుంటాను అనినమ్మించటంతో ప్రేమించానన్నరు.ఆరేళ్లుగా మేము ప్రేమిచుంకుటున్న విషయం ఇరువురు పెద్దలకు తెలుసన్నారు. పెద్దలు కుదిర్చిన పెళ్లిచేసు కుంటున్నాడని తెలిసి,నిలదీశానని తెలిపారు. దయచేసి ఫణికుమార్ తో కలసి జీవితం కావాలని అందుకు పోలీసులు ప్రజా సంఘాలు న్యాయం చేయాలని కోరారు. లేని ఎడల నాకు ఆత్మహత్యే శరణ్యం అని వాపోయింది.



మాట్లాడుతున్న నారాయణ వైద్యులు

గుండె వ్యాధులకు ఆధునిక చికిత్సలు

ప్రజాశక్తి -నెల్లూరు : గుండ సమస్యలను ఎలక్ట్రోఫిజియాలజీ విధానం ద్వారా సరిచేయవచ్చునని నారాయణ హాస్పిటల్ ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ అండ్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎస్. రామ్ కుమార్ తెలిపారు. శనివారం నారాయణ వైద్యశాల ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంగం ప్రాంతానికి చెందిన రమణమ్మ (60) తీవ్రమైన గుండె దడ, ఆయాసంతో వైద్యం కోసం నారాయణ వైద్యశాలకు విచ్చేశారన్నారు. పరీక్షల నిర్వహించిన వైద్యులు పలు సమస్యలను గుర్తించారన్నారు. కావలికి చెందిన సతీష్ (40) బాల్యంలోనే సిక్ సైనస్ సిండ్రోమ్ ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. రెండు పేస్మేకర్ ఇంప్లాంట్ల కాల పరిమితి అయిపోవడంతో టకీకార్డియో మయోపతి కారణంగా క్లిష్టమైన చికిత్స చేశామన్నారు. నారాయణ హాస్పిటల్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కె తిలక్‌కుమార్ రెడ్డి, మెడికల్ సూపరి ంటెండెంట్ డాక్టర్ బి. హరిప్రసాద్ రెడ్డి మాట్లాడారు. క్రిటికల్ కేర్ స్పెషలిస్టు డాక్టర్ భరత్ రెడ్డి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆరుణ్ కాంత్, ఎ.జి.ఎం ఎ.సి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

'వైఎస్ఆర్'కు ఘన నివాళి

జిలాలో పలుచోట్ల వర్ధంతి కార్యక్రమాలు



కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చిరస్మరణీయుడని ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం డాక్టర్ వైఎస్ఆర్ 14వ వర్ధంతి సందర్భంగా ఆయన పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎపి ప్రజల ప్రదాత ,జలయజ్ఞ రూపకర్త డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అందించే ఘనమైన నివాళి అన్నారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

ఉలవపాడు : వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి ఉలవపాడు మండలంలో గ్రామ గ్రామాల్లో వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం ఉలవపాడులో స్థానిక బస్టాండ్ సెంటర్లో వైఎస్ఆర్ రాజశేఖర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైద్యశాలలో రొట్టెలు పంపిణీ చేశారు. పేదలకు అల్పాహారం అందజేశారు. సర్పంచి మాణిక్యాల నాగలక్ష్మి, వైసిపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు వి కష్ణారెడ్డి, జె సి ఎస్ మండల కన్వీనర్ ధనుకోటి ,ఆప్సన్స్ సభ్యులు ఖాదర్ బాషా, మాజీ ఏఎంసీ సభ్యులు సుబ్బారెడ్డి, మాజీ జెడ్పిటిసి కోటు కోటిలింగం, రాఘవరెడ్డి, ఎ బ్రహ్మయ్య, భీమయ్య, దార్ల కోటేశ్వరరావు, షాజహాన్, టి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గుడ్లూరు : ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరపురాని నేత అని కందుకూరు ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి అభివర్ణించారు. రాజశేఖర్ రెడ్డి 14 వర్ధంతి సందర్భంగా గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసిన మహానేత విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్‌పిటిసి బాపిరెడ్డి, గాజుల కిషోర్, గొర్ల రమేష్ బాబు ,సర్పంచులు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు తోటపల్లిగూడూరు మండలంలో శనివారం అత్యంత ఘనంగా జరిగాయి. వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జగనన్న సచివాలయాల ఇంచార్జ్, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు తలమంచి సురేంద్ర బాబు, జెడ్పిటిసి శేషమ్మ, ఏఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ కాల్తిరెడ్డి సుబ్రహ్మణ్యం గౌడ్, వైసీపీ నాయకులు ఎంబేటీ సంధ్యారాణి, సోషల్ మీడియా కన్వీనర్ పవన్, కో కన్వీనర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



తోటపల్ల గూడూరులో..

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : మండలని ఓగూరు గ్రామంలో జరిగిన నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ యనమద్రి కొండమ్మ , జెడ్‌పిటిసి తొట్టెంపూడి అనసూర్య శ్రీనివాసరావు నూతన పింఛన్లు శనివారం పంపిణీ చేశారు. పంచాయతి కార్యదర్శి సచివాలయ సిబ్బంది ఉన్నారు.

గృహసారథులకు సూచనలు

తోటపల్లిగూడూరు : దొంగ ఓట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైసిపి గ్రీవెన్ సెల్ అధ్యక్షుడు, జగనన్న సచివాలయ కమిటీ కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు సూచించారు. శనివారం అయన తోటపల్లిగూడూరు మండలం లోని వరిగొండ బిట్-1, బిట్-2 తోటపల్లిగూడూరు, తోటపల్లి సచివాలయాల్లో వైసిపి నాయకులు, కన్వీనర్లు, వాలంటీర్ల, గ్రుహ సారథులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్ర బాబు మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కూడా టీడీపీకి ఓటమి తప్పదన్నారు. వైసిపి నాయకులు, మాజీ సర్పంచ్ ఈదూరు రామాచార్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



షాపింగ్ మాల్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి -నెల్లూరు

మహిళల సాధికారత, మహిళ అభ్యున్నతి హూజారి అండ్ రెడిమేడ్ గార్మెంట్స్ క్లస్టర్స్‌లో కామన్ ఫెసిలిటి సెంటర్ సి ఎఫ్ సి వి.ఎల్. షాపింగ్ మాల్ శంకుస్థాపన చేస్తున్నట్లు వసంతలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అధినేత తెనాలి వసంతలక్ష్మి పేర్కొన్నారు. శనివారం నగరంలోని వసంత లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి -పొదలకూరు : జిల్లా ఆసుపత్రి కార్యనిర్వహణ అధికారి డాక్టర్ దయాకర్ శనివారం పొదలకూరు పట్టణంలోని పలు స్కాన్ సెంటర్ల లో ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి లోని స్కాన్ సెంటర్ తో పాటు, పలు ప్రైవేట్ స్కాన్ సెంటర్లను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డ మగబిడ్డా లేక ఆడబిడ్డా అని లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి స్కాన్ సెంటర్లను పిసిపి అండ్ డిటి యాక్ట్ కింద సీజ్ చేస్తామన్నారు. జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు, డిప్యూటీ డెమో కనకరత్నం ఉన్నారు.

నీటి ఎద్దడిని నివారించాలి

ప్రజాశక్తి -నెల్లూరు : రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడడం వల్ల జిల్లా స్థాయిలో సాగునీటి సలహా మండలి సమావేశాలు, వ్యవసాయ సలహాల మండలి సమావేశాలు నిర్వహించి నీటి ఎద్దడి సమస్యలను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఆయన విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయం నుంచి సంబంధిత కార్యదర్శులతో కలిసి కలెక్టర్లతో వర్చువల్ గా సమావేశవ య్యారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'ప్రకాశం'లో పిసిబి ఉత్పత్తి పరిశ్రమ స్థాపనకు చర్యలు

ప్రజాశక్తి-కందుకూరు : పిసిబి డిజైన్ మూడు రోజుల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు ఆవిష్కరించిన పిసిబి ప్రాజెక్టులను కళాశాల కరస్పాం డెంట్ రామయ్య శనివారం సందర్శించారు.విశిష్ట సంస్థ డైరక్టర్ సాందీప్ మాట్లాడుతూ ఎన్నో కళాశాలలో వర్క్ షాప్ నిర్వహించిన అనుభవం ఉన్న తనకు, ప్రకాశం విద్యార్థులు వర్క్ షాపు లో చూపిన క్రమశిక్షణ, పట్టుదల, ఉత్సాహం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ప్రస్తుత వర్క్ షాప్ లో నేర్చుకున్న అనుభవాన్ని మోడల్ గా తీసుకొని ఇంటర్ నెట్లో పరిశోధించి నూతన ప్రాజెక్ట్ లను రూపొం దించేందుకు కషి చేయాలని ఆయన ఉద్బోధించారు. ఇందులో



కంచర్ల రామయ్యతో విద్యార్థులు

ఎక్కడైనా సమస్యలు ఎదురైతే ఏ సమయంలోనైనా ఫోన్ చెస్తే ఆన్ లైన్ ద్వారా తగిన సహకారాన్ని అందిస్తామన్నారు.కాలేజీలో పిసిబి తయారీ పరిశ్రమ విశిష్ట సంస్థ , కాలేజ్ ప్రొఫెసర్స్ సహకారంతో కళాశాలలో పిసిబి ల్యాబ్ ను స్థాపించి పిసిబి తయారీ పరిశ్రమగా రూపొందించి విద్యార్థులకు ట్రెనింగ్ తో పార్ట్ టైం జాబ్ సౌకర్యం కలిపిస్తామని రామయ్య తెలిపారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు రూపొందించిన రైన్ అలారం, ఫైర్ అలారం, వాటర్ ట్యాంక్ లెవెల్ ఇండికేటర్ మరియు ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్ ఆన్ ఆఫ్ పరికరాలను తక్కువ కనెక్షన్స్తో పిసిబి బోర్డ్ మీద ఆవిష్కరించి వాటి పనితీరును ప్రదర్శించి ప్రశంసలను పొందారు.వర్క్ షాపు లో ప్రతిభ కనబరిచిన ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ ను విశిష్ట సంస్థ డైరెక్టర్ సాందీప్, రామయ్య అందించారు. విద్యార్థులు సాందీప్ ను శాలువాతో సత్కరించి మోమె ంటోను అందజేశారు. విశిష్ట సంస్థ ట్రైనర్స్ జి.యల్.వి శాస్త్రి, యన్. అనంత్, జి. విష్ణు, కాలేజ్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ అల్లా బగాష్, శ్రీదేవి, ఏడుకొండలు, రూప , షరీఫ్ పాల్గొన్నారు.

వధూవరులకు ఎంఎల్‌ఎ ఆశీర్వాదం

ప్రజాశక్తి-గుడ్లూరు : సిపిఎం అభిమాని, కార్యకర్త మల్లికార్జున వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఎ మానుగుంట మహేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందించారు. సిపిఎం మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు కందుకూరు సిపిఎం నాయకులు గౌస్ మహిళా సంఘం నాయకురాలు మున్వర్ సుల్తాన్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



ఉలవపాడు : మండలంలోని బద్దిపూడి గ్రామంలో శనివారం పిడుగురాళ్ల సురేష్ బాబు, శిరీషల కుమారుడు శ్రీనివాసరావు అమూల్య వివాహం మహోత్సవానికి కొండేపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయులు స్వామి, కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరు నాగేశ్వరావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. బద్దిపూడి గ్రామానికి చెందిన చేజర్ల వెంకటరామిరెడ్డి, దమ్ము రవికుమార్, చక్రవర్తి పాల్గొన్నారు

పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కోవూరు రోడ్డు లోని మానసిక దివ్యాంగుల పాఠశాలలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను జిల్లా జనసేన పార్టీ నాయకుడు కొణిదల శ్రీనివాసులు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు అంగులూరి నరసింహారావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు బి. నాగేంద్ర, ఉన్నం వెంకటేశ్వర్లు, బి.నాగేష్, అడపా శ్రీనివాసులు, బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు అర్బన్ : జనసేన పార్టీ అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మినీ బైపాస్ లోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు భవన నిర్మాణ కార్మికులతో సహఫంక్తి భోజనం, చీరలు పంపిణీ చేశారు రెల్లి కాలనీలలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

కలిగిరి : కలిగిరి మండలం కలిగిరి షిరిడి సాయిరాం డిగ్రీ కళాశాల ఆవరణంలో పవన్ కళ్యాణ్ 52వ కూడా జన్మదిన సందర్భంగా నోవా బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో జనసేన నాయకులు దిలీప్ కుమార్, లక్ష్మీనారాయణ ,సురేష్ ,కష్ణ, సురేష్, నాగేశ్వరరావు, రవితేజ, శివ ఉన్నారు.

నత్త నడకన ఆస్పత్రి నిర్మాణ పనులు

ప్రజాశక్తి -నెల్లూరు

ఐదేళ్ల ముందు శంకుస్థాపన చేసిన గోషా హాస్పిటల్ ఆస్పత్రి నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయని, అధికారులు స్పందించి నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని 48వ డివిజన్ పరిధిలో ఉన్న గోషా హాస్పిటల్ ను శనివారం సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్ సందర్శించి మాట్లాడారు. ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్ ఉన్నారు.

సమస్యలపై సమర భేరి

వీక్షణం

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 30 నుంచి సిపిఎం నగర, రూరల్ కమిటీలు సమరభేరి కార్యక్రమాలు చేపట్టాయి. స్థానిక సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించాయి. పార్టీ ముద్రించిన కరపత్రాలను సిపిఎం బృందాలు ఇంటింటా తిరిగి పంపిణీ చేశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నాయి. గుర్తించిన సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 4న కలెక్టట్ వద్ద ధర్నా నిర్వహించతలపెట్టనున్నాయి. మరోవైపు న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఇసుక రీచ్‌ల వద్ద తవ్వకాలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి ఆందోళనలు చేపట్టింది. ఈ ఆందోళనలు, నిరసన ప్రదర్శనలను భగ్నం చేసేందుకు ప్రభుత్వం పోలీసుల సహాయంతో జిల్లాలోని పలువురు టిడిపి నాయకులను హౌస్ అరెస్టు చేపించింది. ఈ అక్రమ నిర్బంధాలను వ్యతిరేకిస్తూ టిడిపి నాయకులు రహదారులపై బైటాయించి నిరసన కార్యక్రమాలను చేపట్టారు. సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని రక్షించండి..దేశాన్ని కాపాడండి అన్న నినాదంతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ చేపట్టిన బస్సు యాత్ర నెల్లూరుకు వచ్చింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి లౌకిక వాదానికి తూట్లు పొడుస్తుందని ఆయన విమర్శించారు. బిజెపికి రాష్ట్ర ప్రభుత్వం వంత పాడుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ ఎన్నికలపై కమిటీ వేసిన నేపథ్యంలో రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలపై జిల్లాలో చర్చ సాగుతోంది. కోవూరు ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా లక్ష ఇళ్లను కలిశారు. ఈ సందర్భంగా ఆయన భారీ ఎత్తున అనుచరులు వేడుకలు నిర్వహించారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రభుత్వ కార్యాక్రమాల్లో బిజీగా ఉన్నారు.

ఆదిత్య ఎల్-1 ప్రయోగం విజయవంతంపై ఎంఎల్ఎ మేకపాటి అభినందనలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: శ్రీహరికోటలోని అంతరిక్ష పరిశోధన కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిఎస్ఎల్‌వి 57 రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్-01 మిషన్ విజయవంతం కావడం పట్ల ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఇస్రో శాస్త్రవేత్తలకు, మిషన్ విజయవంతానికి కృషి చేసిన వారందరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు..అంతరిక్ష ప్రయోగాల్లో మన భారతదేశం దూసుకుపోతుందని, ఆదిత్య ఎల్ -1 విజయంతో అంతరిక్ష రంగంలో భారత్ మరో మైలురాయిని అందుకుందని ప్రదర్శించారు. ఇటీవల చంద్రుడిపై విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా ల్యాండ్ చేసి అంతరిక్ష పరిశోధనలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన మన శాస్త్రవేత్తలు నేడు ఆదిత్య ఎల్-1 ప్రయోగాన్ని విజయవంతం చేయడాన్ని ప్రపంచ దేశాలన్ని హర్షిస్తున్నాయని అన్నారు. ఈ ప్రయోగం విజయవంతం చేసేందుకు ముఖ్యపాత్ర పోషించిన ఇస్రో శాస్త్రవేత్తలకు, ప్రాజెక్ట్ శాస్త్రవేత్తలకు ఆయన అభినందనలు తెలుపుతున్నామని తెలిపారు.

4న అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్: సెప్టెంబర్ 4 వ తేదీ సోమవారం కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఉదయం 10.30 గంటలకు ఆత్మకూరు ఆర్‌డిఓ కార్యాలయంలో జగనన్న కు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆర్‌డిఓ కరుణ కుమారి తెలిపారు. కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలు జిల్లా కలెక్టర్ కు నేరుగా అందజేయవచ్చని తెలిపారు. డివిజన్ స్థాయి అధికారులు అందరూ స్పందనకు హాజరు కావాలన్నారు. ఆత్మకూరు డివిజన్ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలు పరిష్కరించు కావాలని తెలిపారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం



ప్రజాశక్తి-కావలిరూరల్: జాతీయ పౌష్టిక ఆహార వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని గౌరవరం గ్రామ అంగన్‌వాడీ కేంద్రం లో పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ సౌజన్య పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏటా సెప్టెంబర్ ఒకటి నుంచి 30వ తేదీ వరకు జాతీయ పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార ఆ వైశిష్ట్యతను వివరించారు. తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు గల ఆహార పదార్థాలు ఎలా తయారు చేసుకోవచ్చు వైద్య సిబ్బంది ఐసిడిఎస్ అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ విజయలక్ష్మి ,అంగన్‌వాడీ టీచర్లు సూపర్‌వైజర్లు, ఆశ వర్కర్లు, పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

భూ నిర్వాసిత రైతులకు అవార్డు నోటీసులివ్వాలి

ప్రజాశక్తి-అనంతసాగరం: జాతీయ రహదారి 67లో భూ నిర్వాసిత రైతులకు అవార్డు నోటీసులు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎ.పుల్లయ్య డిమాండ్ చేశారు. భారత్ మాల పేరుతో జాతీయ రహదారి 67 నిర్మాణంలో కలువాయి మండలం లోని కనుపూరు పల్లి చిన్న గోపవరం తెలుగు రాయపురం గ్రామాల్లోని భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులకు అవార్డు నోటీసులు ఇవ్వాలన్నారు.కలువాయి తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి 67 నిర్మాణంలో భూములు కోల్పోతున్నారు. రైతులకు భూ సేకరణ అధికారులు 2013 భూసేకరణ చట్టాల నిబంధనల విరుద్ధంగా రైతుల ఖాతాల్లో ఇటువంటి సమాచారం లేకుండా వారి అభిప్రాయాలు తెలుసు కోకుండా నామ మాత్రం నష్టపరిహారం జమ చేశారు. ఇది చాలా బాధాకరం. వాస్తవంగా ఆ గ్రామంలోని భూములు మార్కెట్ విలువ 15 లక్షలు నుండి 20 లక్షలు ఉండగా భూ సేకరణ అధికారులు మూడు లక్షలు నాలుగు లక్షలు చెల్లించడం దారుణమన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ని రెండు పర్యాయంలో రైతులకు కలవడం జరిగింది. కలెక్టర్ మీకు నష్టపరిహారం సమ్మతం కాకపోతే ఆర్బిట్రేషన్ పిటిషన్ వేసుకోండి అని అప్పుడు విచారించి పంచే ప్రయత్నం చేస్తామని చెప్పారు. 2013 భూ సేకరణ చట్టప్రకారంగా చెల్లిస్తామని కూడా హామీ ఇచ్చారు. ఆర్బిట్రేషన్ కొటేషన్ వేయాలంటే అవార్డు నోటీసులు కచ్చితంగా ఉండాలి కానీ రెవెన్యూ అధికారులు ఎటువంటి నోటీసులు ఇప్పటివరకు రైతులకు ఇటువంటి నోటీసులు ఇవ్వలేదు కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రైతులకు అవార్డు నోటీసువ్వాలని కోరుతున్నామని అన్నారు. కార్యక్రమంలో రైతులు మస్తానయ్య, హరిబాబు, పెంచలయ్య, ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: 2024 లో జరిగే ఎన్నికలలో గెలుపొంది ముఖ్యమంత్రి పదవని అదిష్టించాలని ఆత్మకూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నరిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని పాత గవర్నమెంట్ హాస్పిటల్ ప్రాంగణంలో నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జనసేన నేతలు మెగా ఫాన్స్ కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు.కార్యక్రమంలో రెడ్డా సొసైటీ నిర్వాహకులు సాదిక్ హుస్సేన్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-సీతారామపురం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు భోగినేని కాశీ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక బస్టాండ్ కూడలి వద్ద కేక్ కట్ చేసి పండుగ వాతావరణంలా పుట్టినరోజు వేడుకలు జరిపారు.కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి ఆలూరి రవీంద్ర, మండల అధ్యక్షుడు పాలిశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు అప్పన్న వెంకటేశ్వర్లు, జనసైనికులు నారాయణ, రవీంద్ర, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రజాశక్తి-మర్రిపాడు: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బస్ స్టాండ్ సెంటర్ లో మండల అధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం పనిచేస్తున్న ప్రతి జనసైనికుడిని కలుపుకొని పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం జనసేన సిమెంట్ బెంచ్‌లను పలు చోట్ల అధ్యక్షురాలు ప్రారంభించారు. కార్యక్రమంలో వనం పవన్, కడప రవి మధు, పోతల ప్రవీణ్, నరసింహా రాయల్, కుంభగిరి రవిచంద్ర, చిన్నా జనసేన పాల్గొన్నారు.



జెవివి పట్టణ మహా సభ

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక మహాసభ డాక్టర్ బెజవాడ రవికుమార్, పి.జానకిరామ్‌ల అధ్యక్షతన శుక్రవారం స్థానిక రవి నర్సింగ్ హోంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కమిటీలో గౌరవాధ్యక్షులుగా డాక్టర్ బెజవాడ రవికుమార్, అధ్యక్షులు తోటవెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కోశాధికారి టంగు టూరి సుబ్బరామశర్మలతో నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పాపిశెట్టి జానకిరామ్, కందికట్టు నారాయణ, శ్రీకర్లవెంకయ్య, షేక్.ఖాదర్‌భాష, కే.హరినారపరెడ్డి, కల్లయ్య, సహాయ కార్యద ర్శులు ఎన్నికయ్యారు. ఎంపికైన నూతన కమిటీ సభ్యులు ప్రతిజ్ఞచేశారు.గ తంలో పట్టణ ఉపాధ్యక్షులుగా ఉన్న ఆకుల రమణయ్య ఈ సందర్భంగా రిలీవ్ అయ్యారు. మహా సభ జయప్రదానికి సహకరించిన సభ్యులందరికి అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని సమరభేరి



త్మకూరు లో



జలదంకిలో



కావలిరూరల్‌లో



మర్రిపాడులో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ధరలు తగ్గించాలని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కరెంటు ఛార్జీలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న సమరభేరి నిర్వహించారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని పలు సచివాలయాలలో సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో పురపాలక పరిధిలో మున్సిపల్ కార్యాలయంలోనే సచివాలయంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సందాని , వెంకట్రావుపల్లి సచివాలయంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి , ఏ సి ఎస్ ఆర్ కాలనీలో పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు రూరల్ పరిధిలో మురగళ్ల సచివాలయాలలో వినతులు అందజేశారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు వాగాల శ్రీహరి, మోహన్ రెడ్డి నందా శీను, రమణయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు

బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు వల్ల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ధరలు తగ్గించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని శనివారం గ్రామ సచివాలయంలోసెక్రటరీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు మహ్మద్ గౌస్, సుధాకర్, ముతకాల రామయ్య, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్

సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈరోజు వెంగల్ రావు నగర్ శాఖ ఆధ్వర్యంలో వెంగళరావు నగర్ నవ వికాస్ సెంటర్ ,సచివాలయం ఏరియాలో, పెరిగిన ధరలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ పోరు యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం 17వ నెంబర్ సచివాలయంలో అడ్మిన్ బుట్టి సురేష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి పి పెంచల నరసింహ మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పసుపులేటి శ్రీనివాసులు, కె. చెన్నయ్య, అన్వర్, పాశం నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి

ప్రజా సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో జలదంకి బస్టాండ్ సెంటర్లో శనివారం సమరభేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు జిల్లా సీనియర్ నాయకులు తాళ్లూరి మాల్యాద్రి మాట్లాడారు.కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలమూరి శివ శేఖర్ రెడ్డి, కెవిపిఎస్ నాయకులు కే జాను, డివైఎఫ్ఐ నాయకులు అడపాల సురేష్, కావలి రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ మధు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు ఇవ్వండి మహాప్రభో..

ప్రజాశక్తి కావలి రూరల్

కావలి పట్టణం 36వ వార్డు చెరువు కట్ట గిరిజన కాలనీకి తాగునీటి సరఫరా గత 11 రోజులుగా లేనందున స్థానిక ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో అక్కడే ఈరోజు ఖాళీ డ్రమ్ములతో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ఈ కాలనీలో సుమారు 100 కుటుంబాలు నివాసముంటున్నారని వీరందరూ చాలా నిరుపేదలని వీరికి సక్రమంగా నీటి సరఫరా లేనందున తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కాలనీకి మున్సిపాలిటీ ట్యాంక్ ద్వారా రెండు లేదా మూడు రోజులకి ఒకసారి వచ్చి నీరు పోసేదని ఇప్పుడు గత 11 రోజులగా మున్సిపాలిటీ ట్యాంకర్లు రావడంలేదని అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఈ కాలనీలో చేతి బోరింగులు ఉన్న నాలుగు ఐదు బిందులు కొట్టేసరికి కలుషితమైన నీళ్లు వస్తున్నాయని తెలిపారు. ఈ కాలనీకి వెంటనే నీటి సరఫరా చేయాలని చేతి బోరింగులకు మరమ్మతులు చేయాలని కొత్త బోరింగులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై.కష్ణమోహన్, బి.కృష్ణయ్య, పులా సుబ్రహ్మణ్యం, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



ఖాళీ డ్రమ్ములతో నిరసన తెలుపుతున్న దృశ్యం

పలుచోట్ల వైఎస్ఆర్ వర్ధంతి



ఆత్మకూరులో



ఎఎస్‌పేటలో



జలదంకిలో



కావలిలో



కొడవలూరులో



కోవూరులో

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక బస్టాండ్ సెంటర్లో కీర్తిశేషులు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు అంబటి కోటిరెడ్డి మాట్లాడారు. వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: అభివద్ధి, సంక్షేమంతో ప్రజల గుండెల్లో చిరస్థానం కీర్తిశేషులు రాజన్నకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ పిసిసి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దుద్దుకూరి రమేష్ నాయుడు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆనకట్ట ట్యాంక్ బండి పై రాజన్న 14 వ వర్ధంతిని మండల నాయకులు కార్యకర్తలు అభిమానులతో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలయ్య, మండల నాయకులు చంద్రమౌలేశ్వర్ రెడ్డి, కానాల హజరత్తయ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి: కావలి తహశీల్దార్ ఆఫీస్ ఎదురుగా కీర్తిశేషులు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డివిగ్రహానికి శనివారం కావలిఎం.ఎల్.ఏ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి: వైఎస్ఆర్ 14వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రమైన జలదంకి లోని స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద, జలదంకి నడిబొడ్డున ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో చలంచర్ల అనురాధ, తిప్పారెడ్డి ఇందిరమ్మ, గుర్రం జగ్గయ్య నాయుడు, వట్టికాల బాల య్య, గద్దె బ్రహ్మయ్య, దివి లోకేష్ నాయుడు, బాబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం: కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు వైసిపి పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి అల్లూరు రాజు, సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్యల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చింతనబోయిన దుర్గయ్య యాదవ్, పాలకొలను వెంకటరామిరెడ్డి, పానెం రమణయ్య, రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరెడ్డి, రేనాటి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు: మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా చిన్న మాచనూరులో, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు పూలమాలలు వేశారు. రమణారెడ్డి, బద్దెల సుధాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, పోలిరెడ్డిపల్లిలో ఓబుల్ రెడ్డి నరసింహారెడ్డి బాలఅంకయ్య, కోఆప్షన్ సభ్యులు అసాన్ సాహెబ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు: రాష్ట్రంలో అభివద్ధి సంక్షేమాలు జరిగింది కీర్తిశేషులు జన నేత డాక్టర్ వైస్ రాజ శేఖర్ రెడ్డి తోనే సాధ్యమైందని మాజీ మంత్రి కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు. కోవూరు లో వైస్సార్ 14వ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంవద్ద నూతన గా మంజూరైన పెన్షన్లు 2197మందికి ఎంఎల్ఎ పంపిణీ చేశారు. అభినందన సభను జయప్రదం చేయండి కోవూరు నియోజకవర్గంలో జగన్ ఆదేశాలు ప్రకారం 2022లో ఆగస్టు లో మండు టెండలో ప్రారంభం చేసిన గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చల్లని వాతావరణంలో ఆగస్టు 3కు లక్ష గడపలు ఛేదించిన ఎమ్మెల్యే ప్రసన్న కు అభినం దనలు తెలిపేందుకు మైపాడు గ్రామానికి చెందిన దు వ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుసభను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం లో రాష్ట్ర వ్యవ సాయ సలహా మండలి సభ్యులు దొడ్డం రెడ్డి నిరంజన్ రెడ్డి, రాధా కష్ణా రెడ్డి, జెడ్‌పిటిసి శ్రీలత, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ శివుని నరసింహులు రెడ్డి, ఎంపీడీఓ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం: వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చెక్ పోస్ట్ సెంటర్, బ్యారేజీ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సర్వం సిద్ధం

ప్రజాశక్తి-ఉదయగిరి: నూతనంగా నిర్మిస్తున్న ఉప ఖజానా కార్యాలయం త్వరలో ప్రారంభిస్తామని ఆ శాఖ జిల్లా అధికారి గంగాద్రి తెలిపారు. శనివారం ఎస్ టి ఓ కార్యాలయానికి తనిఖీ లో భాగంగా ఆయన విలే కర్లతో ఆయన మాట్లాడుతూ ఉదయగిరి, వింజమూరులో కూడా అన్ని హం గులు పూర్తయి భవనం ప్రారంభానికిసిద్ధంగా ఉందన్నారు. రెండు కలిపి ఈ నెల ఆఖరిలోపు ప్రారంభిస్తా మన్నారు. అనంతరం నూతన ఉప ఖజానా కార్యాలయంను పరిశీలిం చారు. కార్యక్రమంలో ఎస్‌టిఒ మమత సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-జలదంకి: దళిత గిరిజనులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని, ఈ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ దళిత సంఘర్షణ సమితి నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ప్రకారం 342 ఆర్టికల్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్మెంట్ నిధులను అమ్మ ఒడికి మళ్లించి, నారాయణ, భాష్యం, శ్రీ చైతన్య లాంటి కార్పొరేట్ పాఠశాలల్లో చదివే ఉన్నత వర్గాల వారికి మళ్లించి తమ కడుపులు కొట్టడం అన్యాయం అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వి.మహేంద్ర దొర, బి.వాసు, ఎన్.విల్సన్, ఎం. అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బావిలో మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-వరికుంటపాడు: గ్రామ శివారులోని పాడుబడిన వ్యవసాయ బావిలో మతదేహం లభ్యమైంది. ఈ సంఘటన మండలంలోని కాకోల్లు వారి పల్లిలో శనివారం స్థానికులు గుర్తించారు. గ్రామానికి చెందిన దుగ్గినేని వెంకటేశ్వర్లు (70) మూడు నెలల కిందట కనిపించకుండా పోయాడు. అప్పట్లో ఆయన కోసం కూడా వెతికి మిన్న కుండిపోయారు. తాజాగా శనివారం గ్రామంలో మతదేహం ఉందని తెలియడంతో స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. మతదేహం (అస్తిపం జరం) పై ఉన్న దుస్తుల ఆధారంగా గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లుగా గుర్తించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని శవ పంచనామా చేయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆటోలు సీజ్

ప్రజాశక్తి-ఉదయగిరి: నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో వెళుతున్న 10 ఆటో లను అదుపులోకి తీసుకున్నట్లు సిఐ వి.గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సర్కిల్ పరిధిలో ని ఆటో డ్రైవర్లు అందరికీ కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు. ఆటో డ్రైవర్లు లెక్కచే యకుండా ఆటోకు ఇరువైపులా ప్రయాణికులను కూర్చోబెట్టుకోవడం, ప్రయాణికుల వద్ద అధిక ధరలు వసూలు చేయడం, అధిక స్పీడ్ తో వెళ్లడం వల్ల వరుస ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయన్నారు. అందుకే ఆటో డ్రైవర్ల పై ఈ చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వ విధి విధానాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఇంద్రాసేనారెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహార వారోత్సవాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బ్రాహ్మణపల్లి అంగన్ వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సచివాలయ మహిళా పోలీస్ వనజ, ఎం.ఎల్. హెచ్.పి అలేఖ్య సంయుక్త గా మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా ప్రతినెలా హెల్త్ చెకప్ లు చేయించు కోవాల న్నారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పి.భాగ్యలక్ష్మి, జె.గురు వర్ధని, సి హెచ్.జ్యోతి, ఎస్. జీవమ్మలు పాల్గొన్నారు.

